నార్నూర్: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బతుకమ్మలతో అధ్యాపకులు, విద్యార్థులు

నిర్మల్‌చైన్‌గేట్: చాణక్య డిగ్రీ కళాశాలలో.

భైంసా: బతుకమ్మలతో న్యాయవాదులు

కళాశాలల్లో బతుకమ్మ వేడుకలు

ఎదులాపురం, అక్టోబర్ 5 : తెలంగాణ సంస్కృతి ఉట్టిపడే పండుగ బతుకమ్మ అని డీఐఈవో రవీందర్ అన్నారు. శనివారం ఆదిలాబాద్‌లోని బాలికల జూనియర్ కళాశాలలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గౌరమ్మలకు పూజలు చేశారు. విద్యార్థినులతో కలిసి బతుకమ్మ ఆడారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జాదవ్ గణేశ్, అధ్యాపకులు పాల్గొన్నారు.

నార్నూర్,అక్టోబర్ 5 : నార్నూర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకులు, విద్యార్థులు బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంకట కేశవులు, ఎన్ఎస్ఎస్ అధికారి బాలాజీకాంబ్లే పాల్గొన్నారు.

దిలావర్‌పూర్, అక్టోబర్ 5: దిలావర్‌పూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. అధ్యాపక బృందం తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి ఆడిపాడారు. అనంతరం బతుకమ్మను స్థానికంగా ఉన్న చెరువులో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుదర్శన్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

కుంటాల: కల్లూరు వాసవి విద్యాసంస్థల్లో..

నిర్మల్ చైన్‌గేట్, అక్టోబర్ 5: నిర్మల్‌లోని చాణక్య డిగ్రీ కళాశాలలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బద్రి ప్రవీణ్‌కుమార్, కరస్పాండెంట్ నర్సారెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భైంసాలో కోర్టులో ..

భైంసా, అక్టోబ, 5: భైంసా కోర్టులో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా భైంసా న్యాయమూర్తి దేవేంద్ర బాబు మాట్లాడుతూ పండుగలు సంస్కృతికి నిలయాలన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు.

కుంటాల, అక్టోబర్ 5: మండలంలోని వాసవి విద్యాసంస్థలు, కుంటాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జేఏలు చంద్రం, గంగయ్య, ప్రిన్సిపాళ్లు సాయిలు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

కడెం, అక్టోబర్ 5 : కన్నాపూర్ గ్రామంలోని ఎల్ఎంఆర్ డిగ్రీ కళాశాలలో శనివారం బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ స్వరూపరాణి, హరిక, ప్రిన్సిపాల్ లింగన్న, సూపరెంటెండెంట్ ఎం శ్రీనివాస్, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్పీల సమస్యలు పరిష్కరించాలి

ఎదులాపురం, అక్టోబర్ 5 : ఆదిలాబాద్ మున్సిపాలిటీలో పని చేస్తున్న ఆర్పీలు శనివారం సీఐటీయూలో చేరారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి అన్నమొల్ల కిరణ్ మాట్లాడుతూ ఆర్పీలకు ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ దాకా జిల్లాలో ఆరు నెలల వేతనాలు చెల్లించలేదని బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. అదే విధంగా రాజకీయ వేధింపులు ఆపాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు దర్శనాల మల్లేశ్, అగ్గిమల్ల స్వామి, సహాయ కార్యదర్శి నవీన్ కుమార్, ఆర్పీ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు పద్మ, కుమ్ర ధనలక్ష్మి, కోశాధికారి రేవతి, ఉపాధ్యక్షులు మంజుల, శ్రీవాణి పాల్గొన్నారు.

జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఏకగ్రీవం ఎన్నిక

ఎదులాపురం, అక్టోబర్ 5 : ఆదిలాబాద్‌లోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో శనివారం జిల్లా కబడ్డీ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. అలాగే ఎన్నికలు నిర్వహించి జిల్లాలోని 14 మండలాల అధ్యక్ష, కార్యదర్శుల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇందులో భాగంగా ఆదిలాబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్, చీఫ్ పాటర్న్‌గా ఎంపీ నగేశ్, చైర్మన్‌గా ఎమ్మెల్యే పాయల్ శంకర్, అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులుగా ఉష్కం రఘుపతి, జాబడే రాష్ట్రపాల్, కోశాధికారిగా జంజర్ల సాయికుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కమిటీ అసోసియేషన్ అబ్జర్వర్ రాంచందర్, ఒలింపిక్ అసోసియేషన్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అబ్జర్వర్ చైర్మన్ కోరెడ్డి పార్థసారథి, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అబ్జర్వర్ రజియొద్దీన్, ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు బాలూరి గోవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో నూతన గదులు ప్రారంభం

తలమడుగు, అక్టోబర్ 5 : సాయిలింగి వృద్ధాశ్రమంలో నూతనంగా నిర్మించిన అదనపు గదుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా హాజరయ్యారు. ఆయనకు వృద్ధాశ్రమం సభ్యులు పుష్ప గుచ్ఛంతో ఘన స్వాగతం పలికారు. వృద్ధా శ్రమ సభ్యుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ముందుగా వంటశాలను పరిశీలించారు. అనంతరం వృద్ధా శ్రమంలోని సాయిబాబా ఆలయంలో ప్రత్యేకంగా పూజలు నిర్వహించి నూతన గదులను ప్రారంభించారు. వీరి వెంట జిల్లా, మండలాధికారులు వృద్ధులు ఉన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

తలమడుగు, అక్టోబర్ 5: గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మాజీ జడ్పీటీసీ గోక గణేశ్ రెడ్డి అన్నారు. శనివారం రేకులగూడ, న్యూ నందిగామ, ఓల్డ్ నందిగామ గ్రామాల్లో ఆయన పర్యటించారు. గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ బాబన్న, ప్రతాప్, వసంత్, సురేందర్, రాము, మానిక్‌రావ్, సోనేరావ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

లో లెవల్ వంతెన నిర్మించాలని కలెక్టర్‌కు వినతి

తలమడుగు, అక్టోబర్ 5: మండలం నుంచి ఆదిలాబాద్‌కు వెళ్లే రోడ్డులో ఉన్న లోలెవల్ వంతెన నిర్మించాలని గ్రామస్తులు కలెక్టర్ రాజర్షి షాకు విన్నవించారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించి నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో వృద్ధాశ్రమ వ్యవస్థాపకుడు అశోక్, డీడబ్ల్యూవో సబిత, ఏసీడీపీవో మిల్కా, తహసీల్దార్ రాజమోహన్, నర్సమ్మ, ఎంపీడీవో చంద్రశేఖర్, ఎంపీవో సుధీర్ రెడ్డి, మాజీ సర్పంచ్ పొచ్చన్న, దయాకర్ పాల్గొన్నారు.

వన్య ప్రాణుల సంరక్షణకు కృషి చేయాలి

పెంబి: విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించిన అటవీ శాఖ సిబ్బంది

పెంబి, అక్టోబర్ 5: వన్య ప్రాణుల సంరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎఫ్ఆర్వో రమేశ్‌రావు అన్నారు. వన్య ప్రాణుల సంరక్షణ వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా శనివారం ఇటిక్యాలతండా గ్రామంలో విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు ర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వన్య ప్రాణులను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని సూచించారు. వన్య ప్రాణులను వేటాడం చట్టరీత్యా నేరమన్నారు. అనంతరం చిత్రలేఖనం పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో డీఆర్వో ప్రతాప్‌నాయక్, ఎఫ్‌బీవో కిరణ్, ఆశిష్ పాల్గొన్నారు.

కడెం, అక్టోబర్ 5 : వన్యప్రాణి వారోత్సవాల్లో భాగంగా ఉడుంపూర్ రేంజ్ ఆధ్వర్యంలో మండలంలోని కల్లెడ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. పర్యావరణం, ప్రకృతి పరిరక్షణ ఇతరాత్ర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎఫ్ఆర్వో అనిత, డీఆర్వో ప్రకాశ్, ఎఫ్‌బీవోలు సరిత, పాండురంగ, పాల్గొన్నారు.

ఖానాపూర్ టౌన్, అక్టోబర్ 5 : జీవుల మనుగడలో అడవుల పాత్ర ఎంతో కీలకమని ఖానాపూర్ ఎఫ్ఆర్వో కిరణ్ కుమార్ అన్నారు. వన్యప్రాణి వారోత్సవాల్లో భాగంగా ఖానాపూర్‌లోని జూనియర్ కళాశాలలో విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందజేశారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

సోయా కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ముథోల్ ఎమ్మెల్యే రామరావు పటేల్

కుభీర్, అక్టోబర్ 5 : రైతులు సోయా కొనుగలో కేంద్రాలను సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. శనివారం మార్క్‌ఫెడ్ సౌజన్యంతో కుభీర్ సహకార సంఘం ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ ఆవరణలో ఏర్పాటు చేసిన సోయా కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వానకాలం పంట ముగిసిన ఇంత వరకు రైతులకు రైతు భరోసా (పెట్టుబడి సాయం) అందించక పోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు తీసుకున్న రూ. 2 లక్షల రుణాలు ఇంత వరకు రుణమాఫీ కాలేదన్నారు. తక్షణం ప్రభుత్వం స్పందించి రైతులను ఆదుకోవాలని లేని పక్షంలో వారి పక్షాన రాజీలేని పోరాటం చేస్తామని అన్నారు. మార్క్‌ఫెడ్ డైరెక్టర్ రేకుల గంగాచరణ్, సీఈవో ఎగ్గం క్రాంతికుమార్, మార్కెట్ కమిటీ కార్యదర్శి గంగన్న, వ్యాపారులు, రైతులు పాల్గొన్నారు.

భీం వర్ధంతి పోస్టర్ విడుదల

పోస్టర్ విడుదల చేస్తున్న ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్

ఉట్నూర్, అక్టోబర్ 5: కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కెరమెరిలోని జోడేఘాట్‌లో ఈ నెల 17వ తేదీన నిర్వహించిన కుమ్రం భీం వర్ధంతికి సంబంధించిన పోస్టర్‌ను స్థానిక క్యాంపు కార్యాలయంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్ శనివారం విడుదల చేశారు. కార్యక్రమంలో భీం మనువడు సోనేరావ్, మాజీ సర్పంచ్‌లు మర్సుకోల తిరుపతి, కోట్నాక్ గణపతి, కళావతి, మాధవ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

ఎదులాపురం : బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీమంత్రి జోగు రామన్న

ఎదులాపురం, అక్టోబర్ 5 : సీతాగొంది ప్రాంతంలో మేకల గండి వద్ద జరిగిన ప్రమాదంలో ఒకే కుటుంబంలో ఐదుగురు మరణించిన టీచర్ కాలనీ వాసి జామ మాజీద్ సదర్ మొయిజ్ కుటుంబాన్ని, ఇటీవల మరణించిన తిరిపెల్లి నివాసి రఫత్ హుస్సేన్ కుటుంబాలను శనివారం మాజీమంత్రి జోగు రామన్న పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు విజ్జగిరి నారాయణ, సాజిదొద్దీన్, కుమ్ర రాజు, గంగయ్య ఉన్నారు

బేల, అక్టోబర్ 5 : మణియార్‌పూర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ వనితా గంభీర్ ఠాక్రే కుమారుడు రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. శనివారం విషయం తెలుసుకున్న మాజీమంత్రి జోగు రామన్న వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు సతీష్ పవార్, దేవన్న, గంభీర్, తేజరావ్ ఉన్నారు.

కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

నివాళులర్పిస్తున్న ఎస్‌డబ్ల్యూఎఫ్ సభ్యులు

ఎదులాపురం, అక్టోబర్ 5 : ఆర్టీసీ కార్మికులకు ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మిట్టపెల్లి భీంరావ్ అన్నారు. 2019 అక్టోబర్ 5న సమ్మె మొదలైన రోజున అమరులైన కార్మికులకు యూనియన్ ఆధ్వర్యంలో శనివారం ఆదిలాబాద్ ఆర్టీసీ డిపో ఎదుట వారి చిత్రపటాలకు నివాళులర్పించారు. అమరవీరుల ఆశయాలను కొనసాగిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ బస్సులను ఆర్టీసీ సంస్థనే సొంతగా నడపాలని డిమాండ్ చేశారు. మహాలక్ష్మీ స్కీంలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు యాజమన్యం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్‌డబ్ల్యూఎఫ్ రీజియన్ అధ్యక్షుడు ఎస్ భీంరావ్, డిపో కార్యదర్శి ముత్యాల ఆశన్న, వెంకటి రమేశ్, విఠల్ పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలి

ఎదులాపురం, అక్టోబర్ 5 : క్రీడాకారులు గెలుపే లక్ష్యంగా క్రీడల్లో తమ నైపుణ్యాన్ని ప్రదర్శించాలని ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బాలూరి గోవర్ధన్ రెడ్డి సూచించారు. శనివారం ఆదిలాబాద్‌లోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో నిర్వహించిన సీనియర్స్ హాకీ శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 15 నుంచి హైదరాబాద్‌లో జరగనున్న సీనియర్స్ హాకీ టోర్నమెంట్‌లో పాల్గొనే జిల్లా జట్టుకు ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. ఆదిలాబాద్‌కు ఖేలో ఇండియా మంజూరైనందున క్రీడాకారులు వీటిని సద్వినియోగం చేసుకొని క్రీడల్లో రాణించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా గిరిజన క్రీడల అభివృద్ధి అధికారి పార్థసారథి, డేవిడ్‌రాజ్, జాదవ్ రవీందర్, శ్రీను, శేఖర్, పీఈటీలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలి

ఎదులాపురం, అక్టోబర్ 5 : జిల్లా ఉపాధి కార్యాలయం ద్వారా కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కంపెనీ జాయినింగ్ మేనేజర్ రితీశ్ అన్నారు. శనివారం ఆదిలాబాద్‌లోని ఐటీఐ కళాశాలలో రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలో కొనసాగే టాంకం కంపెనీ ఆధ్వర్యంలో జాబ్ మేళాను నిర్వహించారు. దుబాయిలో డెలివరీ బాయ్స్ కోసం ఎంప్లాయిమెంట్ కార్యాలయం నేతృత్వంలో నిర్వహించిన జాబ్‌మేళాకు స్పందన వచ్చింది. కంపెనీ జాయినింగ్ మేనేజర్ రితీశ్ అభ్యర్థుల సర్టిఫికెట్లు, పాస్‌పోస్టు, పని చేయాల్సిన స్థలం, వేతనం తదితర వాటి గురించి తెలియజేశారు. ఈ నెల 10న అభ్యర్థులకు హైదరాబాద్‌లోని తమ కంపెనీలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ రొడ్డ శ్రీనివాస్, ఎంప్లాయిమెంట్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ గోవర్ధన్, కంపెనీ కోర్సు కోఆర్డినేటర్ అనిల్ పాల్గొన్నారు.

పొగాకు రహిత యువ సమాజాన్ని నిర్మించాలి

ఎదులాపురం, అక్టోబర్ 5 : ప్రతి ఒక్కరూ పొగాకు రహిత యువ సమాజాన్ని నిర్మించడానికి కృషి చేయాలని జిల్లా పొగాకు నియంత్రణ విభాగం సైకాలజిస్ట్ శ్రీకాంత్ అన్నారు. శనివారం ఆదిలాబాద్‌లోని పలు దుకాణాల యజమానులకు అవగాహన కల్పించారు. ఆయన వెంట జిల్లా అసంక్రమిత వ్యాధుల నివారణ విభాగం ప్రోగ్రాం కోఆర్డినేటర్లు వెంకటరమణ, శ్రీనివాస్, సోషల్ వర్కర్ చిరంజీవి ఉన్నారు.

ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కార్యవర్గం ఎన్నిక

భైంసా, అక్టోబర్ 5: ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా జాడే గంగాధర్, అధ్యక్షుడిగా శంకర్ చంద్రే, ఉపాధ్యక్షుడిగా గంగాధర్ దగ్డే, జనరల్ సెక్రటరీగా విఠల్ కాంబ్లే, కోశాధికారిగా ధర్మాజీ చందును ఎన్నుకున్నారు. వీరికి పలువురు అభినందించారు.

సంఘ భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి

బోథ్: ఎమ్మెల్యే జాదవ్ అనిల్‌కు వినతిపత్రం అందజేస్తున్న మాల సంఘం సభ్యులు

బోథ్, అక్టోబర్ 5 : బోథ్ మండలంలోని ఆయా గ్రామాల్లో మాల సంక్షేమ సంఘ భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని సంఘం సభ్యులు శనివారం నేరడిగొండలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జాదవ్ అనిల్‌కు వినతి పత్రం అందజేశారు. మాల కులస్తులకు ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. అనంతరం ఎమ్మెల్యేను సంఘ సభ్యులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు ఎలుక రాజు, ఉపాధ్యక్షుడు సందీప్, ప్రధాన కార్యదర్శి మెరుగు ప్రభాకర్, సహాయ కార్యదర్శి మునేశ్వర్ సోమన్న, కోశాధికారి లక్ష్మణ్, కార్యదర్శి భీంరావ్ పాటిల్, రమణయ్య గంగాధర్, ప్రశాంత్, సురేందర్, ఊశన్న, లక్ష్మణ్, స్వామి, లక్ష్మణ్ పాల్గొన్నారు.

రైతులకు అవగాహన

సోన్, అక్టోబర్ 5: నిర్మల్ మండలం వెంగ్వాపేట్ గ్రామంలోని వరి పంటపై రైతులకు ఏఈవో అంబాజీ శనివారం అవగాహన కల్పించారు. వచ్చే సీజన్‌లో రైతుల ఖర్చులు అధిగమించేందుకు వెదజల్లే పద్ధతిని అవలంబించుకొని గిట్టుబాటు ధరలు పొందాలని సూచించారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులను కేటాయించాలని వినతి

కడెం, అక్టోబర్ 5 : ఎలగడప గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు అదనపు ఉపాధ్యాయులను కేటాయించాలని శనివారం గ్రామస్తులు డీఈవో రవీందర్‌ను కలిసి విన్నవించారు. ఇక్కడ గ్రామస్తులు రాజేశ్వర్, నర్సింగ్, రమేశ్, వెంకటరమణ, రహీమ్, రాపర్తి లక్ష్మణ్, శ్రీనివాస్, రాకేశ్, శ్రీనివాస్,రాజేశ్వర్ ఉన్నారు.

వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయం

గుడిహత్నూర్, అక్టోబర్ 5 : గిరిజన పల్లెల్లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమని ఉట్నూర్ డీఎస్పీ నాగేందర్ అన్నారు. గుడిహత్నూర్ మండలం గర్కంపేట్‌లో జై దేవి మెడికల్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి స్పందన లభించింది. ఈ శిబిరంలో 430 మందికి వైద్య పరీక్షలు చేసి అవసరమైన మందులు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా డ్రగ్ ఎస్ఐ శ్రీలత, ఇచ్చోడ సీఐ భీమేశ్, ఎస్ఐ సయ్యద్ ఇమ్రాన్, మండల వైద్యాధికారి శ్యాంసుందర్, జై దేవి మెడికల్ యజమాని గిత్తె మదన్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పట్టభద్రుల టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల సమావేశం

భైంసా, అక్టోబర్ 5: భైంసాలోని ఎస్ఎస్ జిన్నింగ్ ఫ్యాక్టరీలో శనివారం ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ అధ్యక్షుడు అంజు కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఆఫ్‌లైన్ ఓటరు నమోదు ప్రక్రియ గురించి క్లుప్తంగా వివరించారు. ఇందులో సుమన్, గజేందర్, నారాయణ రెడ్డి, సత్యనారాయణ గౌడ్ పాల్గొన్నారు.

మహిళా శక్తి పథకం కింద 1000 కోళ్లు

భీంపూర్, అక్టోబర్ 5 : గ్రామీణాభివృద్ధి శాఖ వారు మహిళా శక్తి పథకం కింద 10 గ్రామాలకు చెందిన ఎస్‌హెచ్‌జీ (పొదుపు సంఘాలు) మహిళలకు ఇటీవల 1000 కోళ్లు అందజేశారు. వాటి సంరక్షణ తీరును ఐకేపీ ఏపీఎం ప్రసాద్, మహిళా సమాఖ్య ప్రతినిధులు శనివారం అందర్‌బంద్, భీంపూర్ గ్రామాల్లో పరిశీలించారు. సంతృప్తి వ్యక్తం చేశారు. వారి వెంట లబ్ధిదారులు ఉన్నారు.

రేకుల షెడ్డు నిర్మాణానికి విరాళం

బోథ్, అక్టోబర్ 5 : సొనాల శ్రీ రాజరాజేశ్వర శివాలయానికి శనివారం అడిపే శ్రీనివాస్ అనే భక్తుడు రేకుల షెడ్డు నిర్మాణానికి రూ.10 వేలు విరాళం అందజేశారు. షెడ్డు నిర్మాణం కోసం అవసరమైన కొలతలు సేకరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వ దవాఖానలో ప్రసవాల సంఖ్య పెంచాలి

నార్నూర్, అక్టోబర్ 5 : ప్రభుత్వ దవాఖానలో ప్రసవాల సంఖ్యను పెంచాలని అడిషనల్ డీఎంహెచ్‌వో కుడ్మెత మనోహర్ వైద్యాధికారులకు సూచించారు. శనివారం గాదిగూడతో పాటు ఝరి పీహెచ్‌సీ తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించి సిబ్బందిని వివరాలు తెలుసుకున్నారు. సమావేశంలో వైద్యాధికారి ప్రవీణ్‌కుమార్, సంజీవ్‌కుమార్ పాల్గొన్నారు.

యువకుడి ఆత్మహత్య

శంకర్(ఫైల్)

కడెం, అక్టోబర్ 5 : కడెం మండలం కన్నాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని వకీల్‌నగర్‌కు చెందిన తొడుసం శంకర్ (25) యువకుడు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు కడెం ఎస్ఐ కృష్ణసాగర్‌రెడ్డి తెలిపారు. ఆయన వివరాల ప్రకారం.. తొడుసం శంకర్ చిన్నతనం నుంచి మతిస్థిమితం సరిగ్గా లేక తిరిగేవాడు. శుక్రవారం రాత్రి అందరూ కలిసి భోజనం చేసి నిద్రిస్తున్న సమయంలో రాత్రి 1.30 గంటల సమయంలో కుటుంబ సభ్యులు బయటకు వచ్చి చూడగా, ఇంటి ముందు ఉన్న దూలానికి శంకర్ ఉరి వేసుకున్నాడు. శంకర్ తండ్రి లస్మ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

బర్ల దొంగలు అరెస్ట్

ఎదులాపురం, అక్టోబర్ 5: బర్ల దొంగలను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు మావల ఎస్ఐ విష్ణు వర్ధన్ తెలిపారు. ఆగస్టు 27వ తేదీన దస్నాపూర్‌లో గంట ఐలయ్యకు చెందిన ఐదు బర్లు దొంగతనం చేశారు. ఆయన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. దర్యాప్తు చేపట్టి రాంనగర్‌కు చెందిన షేక్ ఇంతియాజ్, మొహినుద్దీన్, న్యూ హౌసింగ్ బోర్డుకు చెందిన ఇంతియాజ్ ఖాన్ బర్లు దొంగతనం చేస్తారు. శనివారం ఈ ముగ్గురి వద్ద నుంచి దొంగలించిన బర్లు స్వాధీనం చేసుకొని, వారిని రిమాండ్‌కకు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం అందించాలి

నార్నూర్, అక్టోబర్ 5 : అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలు, పిల్లలకు పౌష్టికాహారం అందించేలా చూడాలని డివిజన్ పంచాయతీ అధికారి ప్రభాకర్ అంగన్‌వాడీ టీచర్లకు సూచించారు. శనివారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో గాదిగూడ, నార్నూర్ మండలంలోని అంగన్‌వాడీ టీచర్లకు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ అంగన్‌వాడీ టీచర్లు గ్రామాల్లో అందిస్తున్న సేవలను గుర్తు చేస్తూ అభినందించారు. మండల శాఖ అధికారులు అంగన్‌వాడీ కేంద్రాలను పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. సమావేశంలో ఎంపీడీవో జవహర్‌లాల్, ఎంపీవో స్వప్నశీల, సీడీపీవో శారద, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

పొరపాట్లు లేకుండా సర్వే చేపట్టాలి

ఎదులాపురం, అక్టోబర్ 5 : ఫ్యామిలీ డిజిటల్ కార్డుల జారీ సర్వేను ఎలాంటి పొరపాట్లు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్ సిబ్బందికి సూచించారు. శనివారం ఆదిలాబాద్‌లోని 11వ వార్డు రాంనగర్‌లో నిర్వహిస్తున్న సర్వేను పరిశీలించారు. నమోదు చేసిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మున్సిపల్ సిబ్బంది, రేషన్ డీలర్ అనిల్ ఉన్నారు.

డిజిటల్ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

ఖానాపూర్, అక్టోబర్ 5 : డిజిటల్ కార్డుల సర్వేను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని నిర్మల్ జడ్పీ సీఈవో గోవింద్ సూచించారు. శనివారం పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికైన ఖానాపూర్ మున్సిపాలిటీలోని 4వ వార్డు శ్రీరాంనగర్‌లో మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యంలో కలిసి డిజిటల్ సర్వేను ప్రారంభించారు. సర్వే బృందం సభ్యులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో నాయకులు జన్నారపు శంకర్, దయానంద్, రమేశ్, శ్రీను, సురేశ్, కమిషనర్ మనోహర్ పాల్గొన్నారు.

భార్యపై భర్త కత్తితో దాడికి యత్నం

ఎదులాపురం, అక్టోబర్ 5: భార్యపై భర్త కత్తితో దాడి చేసిన ఘటన మావల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. మహాలక్ష్మి వాడకు చెందిన అమ్మాయి జైజవాన్ నగర్‌కు చెందిన అభిలాష్ 2020 సంవత్సరంలో ప్రేమించి పెండ్లి చేసుకున్నారు. 2023 స్థానిక న్యాయవాది వద్ద విడాకులు పత్రం రాయించుకొని విడివిడిగా ఉంటున్నారు. వివాహిత దస్నాపూర్ సమీపంలోని నేషనల్ మార్ట్‌లో పని చేస్తుంది. శనివారం భర్త అభిలాష్ భార్యపై కత్తితో దాడికి యత్నించాడు. చుట్టు పక్కల వారు వచ్చేసారికి అక్కడి నుంచి పారిపోయాడు. వివాహిత ఫిర్యాదు మేరకు భర్తపై హత్యాయత్నం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ విష్ణువర్ధన్ తెలిపారు.

పూర్వ స్నేహితుల ఆర్థిక సాయం

కుంటాల, అక్టోబర్ 5 : గ్రామీణ ఉపాధి హామీ శాఖలో ఫీల్డ్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న గైని రాందాస్ ఇటీవల అనారోగ్యంతో కల్లూరులో మరణించిన సంగతి తెలిసిందే. బాల్యంలో బెల్లంపల్లి ప్రభుత్వ గురుకుల పాఠశాలలో చదువుకున్న మిత్ర బృందం అందరూ కలిసి తమ వంతుగా రూ. 43,500 ఆర్థిక సాయం బాధిత కుటుంబానికి శనివారం అందజేశారు.

మహిళా ప్రాణాలు కాపాడిన పోలీసులు

లోకేశ్వరం, అక్టోబర్ 5 : మండల కేంద్రంలో శనివారం ఓ మహిళకు ఆకస్మాత్తుకుగా ఫిట్స్ వచ్చి పడిపోవడంతో అక్కడే విధుల్లో ఉన్న కానిస్టేబుళ్లు షప్దార్ హుస్సేన్, రాజ్ కుమార్ రాథోడ్ వెంటనే 108కు ఫోన్ చేసి మహిళను దగ్గరుండి అంబులెన్స్‌లో ఎక్కించి ప్రాణాలను కాపాడారు. పోలీసు సేవలను పలువురు అభినందించారు.

ఒకేసారి మూడు ఉద్యోగాలు

ఎదులాపురం, అక్టోబర్ 5: ఒకేసారి మూడు ఉద్యోగాలకు ఎంపికై ఆదిలాబాద్ పట్టణానికి చెందిన ఓరగంటి ప్రశాంత్ ప్రభంజనం సృష్టించారు. రాంనగర్ కాలనీకి చెందిన ఓరగంటి రాజన్న, విజయ దంపతుల కుమారుడు ప్రశాంత్ ఇటీవల విడుదలైన డీఎస్సీ ఫలితాల్లో ఎస్ఏ(సోషల్), ఎల్‌పీ (తెలుగు)తో పాటు ఎస్జీటీ ఉద్యోగాలు సాధించారు. కష్టపడి చదివి మూడు ఉద్యోగాలు సాధించడంతో అతడిని పలువురు అభినందించారు.

ఉపాధి హామీ పథకంలో ప్రణాళికను సిద్ధం చేసుకోవాలి

నర్సాపూర్(జీ), అక్టోబర్ 5 : ఉపాధి హామీ పథకం నందు 2025-26 సంవత్సరానికి సంబంధించి ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని ఎంపీడీవో పుష్పలత పేర్కొన్నారు. ఉపాధి పనుల గుర్తింపునకు గ్రామ సభలు నిర్వహించి సంబంధించిన తేదీలు గ్రామ పంచాయతీల వారిగా ఉపాధి హామీ సిబ్బందికి పంచాయతీ కార్యదర్శులకు ఇవ్వడం జరిగిందని తెలిపారు. కావున రైతులు, గ్రామస్తులు ఉపాధి హామీ కూలీలు ఎన్ఆర్ఎం టీం, స్వయం సహాయక సంఘాలు అందరూ ప్లానింగ్ టీంతో కలిసి పనులు గుర్తింపు చేయించుకోగలరని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీవో పుష్పలత, ఎంపీవో తిరుపతి రెడ్డి, ఏపీవో జగన్నాథ్, టీఎల్ఏలు రవీందర్, సతీశ్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

బస్సుకు పూజలు

దస్తురాబాద్, అక్టోబర్ 5 : ఉట్నూర్ నుంచి వయా దస్తురాబాద్, కడెం మీదుగా ఖానాపూర్ వరకు ఆర్టీసీ సేవలు ప్రారంభం కావడంతో పాటు మండలంలోని భూత్కూర్, కొత్తగూడెం గ్రామాలకు సైతం సర్వీసు కొనసాగించడంతో శనివారం ఈ రెండు గ్రామాలకు చెందిన ప్రజలు బస్సుకు ప్రత్యేక పూజలు చేశారు. అనేక సంవత్సరాల అనంతరం తిరిగి బస్సు సేవలు పునరుద్ధరించడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో భూత్కూర్, కొత్తగూడెం గ్రామస్తులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల విధుల బహిష్కరణ

నిర్మల్ అర్బన్, అక్టోబర్ 5 : తమకు వేతనాలు ఇవ్వాలని నిర్మల్‌లోని మున్సిపల్ కార్మికులు విధులు బహిష్కరించి శనివారం నాటికి ఐదో రోజుకు చేరుకుంది. మున్సిపల్ కార్మికులు కార్యాలయం ఎదుట నిరసన చేయడంతో వారికి బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు జగన్‌మోహన్ మద్దతు తెలిపారు. వేతనాలు విడుదలపై కమిషనర్ రాజు కార్మికులతో చర్చలు జరిపారు. చర్చలు విఫలం కావడంతో కార్మికులు సమ్మెను కొనసాగిస్తున్నారు.

డైవర్షన్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు

జైనథ్, అక్టోబర్ 5 : తరోడ(బీ) బ్రిడ్జి వద్ద డైవర్షన్ రోడ్డు నిర్మాణానికి రూ.4.5కోట్ల నిధులు మంజూరయ్యాయని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. శనివారం తారోడ(బీ) వద్ద కుంగిన బ్రిడ్జిని అధికారులు నాయకులతో కలిసి పరిశీలించారు. బ్రిడ్జి కుంగడం ద్వారా మండలంలోని నిరాల, ఆడ, అర్లి మీదుగా జిల్లా కేంద్రానికి వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. తర్నం కుంగిన బ్రిడ్జి పక్కన రోడ్డు నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రూ.నాలుగున్నర కోట్లు మంజూరు చేసిందన్నారు. ఇంజినీర్లు రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయాలని కోరారు. మరో ఆరు నెలల్లో కొత్త బ్రిడ్జిని నిర్మించి రోడ్డు పనులు పూర్తి చేయిస్తామన్నారు. ఆయన వెంట నేషనల్ హైవే డీఈ సుభాష్, నాయకులు గజానన్, స్వామి రెడ్డి, అధికారులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ
CLASSIFIED
WANTED
jobs Apply Now!
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331783-All
WANTED PLOTS
★హైదరాబాద్, హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, పసుమాముల, అబ్దుల్లాపూర్‌మెట్, బాటసింగారం, శ్రీమిత్ర, జనచైతన్య, గ్రీన్‌సిటీ, మౌంట్ ఒపేరా, సింగరేణికాలనీలో ప్లాట్లు కొనబడును. No Broakers. 9553973999 / 6303049720.
NT-336725-All
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677